తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం
26 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు

తాయిలాలను తిరస్కరించాలి

ఉపాధ్యాయ, అధ్యాపకులకు టిఎస్ యుటిఎఫ్ పిలుపు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు.ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా ప్రాంత ఉపాధ్యాయులకు రు.2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ 1000,ఖమ్మంలో రు.2000, మహబూబబాద్ జిల్లాలో రు.5000 పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రు.2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి,ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలా డబ్బుతో ఓట్లను కొనే అభ్యర్థులకు మేధావి వర్గమైన ఉపాధ్యాయులు తగిన విధంగా బుద్ధి చెప్పాలని,ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలని నల్లగొండ జిల్లా కమిటీ కోరుతుంది.

మద్యం మాఫియా, బెల్టు దందా ఆపే వీలుందా..

✧మద్యం మాఫియాలో పుష్కలంగా అధికార పార్టీ అండదండలు

✧చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

వార్తా 2వ పేజీలో

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు ..



వార్తా 2వ పేజీలో

బ్యాంకు అధికారుల ఒత్తిడితో

రైతు ఆత్మహత్యాయత్నం

గుర్రంపోడు మండలం తేనేపల్లి తండాలో ఘటన

అపస్మారక స్థితిలో ఉన్న రైతుని ఆసుపత్రికి తరలించిన బంధువులు

గుర్రంపోడు మండలం ఫిబ్రవరి: 25 (జనంసాక్షి వ్యవసాయ భూమిలో జెండాలు పాతి భూమిని వేలం వేస్తామని నోటీసులు ఇస్తూ %చీణజజదీ% గుర్రంపోడు బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ బెదిరించడంతో మనస్థాపానికి గురై రైతు వడిత్య జవహర్ లాల్ ఆత్మహత్య పాల్పడ్డాడని కుటుంబ సభ్యుల వెల్లడించారులి నోటీసులు ఇవ్వడానికే వెళ్ళామంటున్న బ్యాంకు మేనేజర్.

ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతున్న నర్సిరెడ్డిని గెలిపించండి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25:(జనం సాక్షి) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. మండలం లోని మంగళవారం స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు ఎమ్మెల్సీ అభ్యర్థులు దిగజారి పోయి ఉపాధ్యాయ ఓటర్లకు మద్యం, నగదు, చీరలు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను కరప్ట్ చేస్తున్నారని, అలాంటి వారిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి, నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అన్నారు.అవినీతిపరు లకు, అవకాశవాదులకు ఈ నియోజకవర్గంలో స్థానం లేదని నిరూపించాలని,నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అందువల్ల ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నా రని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, పండితులు, పిఈటిలు సహా వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి %శ్రీ%కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. గత ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా యుయస్పీసి ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాడామని, ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందనే నమ్మకం ఉందని లేకపోతే పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం MLC గా
అలుగుబెల్లి రెడ్డి గారికి
1

మిగతా2లో

మద్యం మాఫియా, బెల్టు దందా ఆపే వీలుందా..

అశ్వరావుపేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి):
అశ్వరావుపేట మండల వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నాలుగు గంటలకే వైన్ షాపులు మూతపడ్డాయి,కానీ ఇదే అదునుగా చేసుకొని బెల్టు దందా ఊపందుకుంది.ఎన్నికల కోడ్ ను ఆసరాగా చేసుకుని మద్యం మాఫియా బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ మందు ప్రియులకు ఈ రెండు రోజులు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకొని బెల్ట్ షాపులకు సరిపడా సరుకు చేరవేశారు.ఏజెన్సీ ప్రాంతంతో నిరక్షరాశులు,బడుగు బలహీన వర్గాల జీవితాలను అలుసుగా,ఆసరాగా చేసుకుని అధికార పార్టీకి చెందిన కొందరి అండదండలతో మద్యం మాఫియా దారులు బరితెగించి పోతున్నారనీ మండల ప్రజలు వాపోతున్నారు.కుటుంబాలలోని భార్యా పిల్లలకు లోటు చేసే మద్యం ప్రియులు మద్యం మాఫియా సిండికేట్ దారుల బెల్ట్ దందాను ప్రోత్సహిస్తూ సిండికేట్ దారుల కుటుంబాలను కోటీశ్వరులను చేయడానికి ప్రోత్సహిస్తున్నారని, మద్యం మత్తులో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్న అధికారులు కనీసం కన్నెత్తైనా చూడటం లేదని,ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా వందల షాపులు ఉన్న రెండు మూడు షాపులపై రైడ్ చేస్తూ బైండోవర్ కేసులు నమోదు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అనే గుసగుసలు ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వాదాయానికి గండి కొట్టి కోట్లు గడిస్తున్న మద్య మాఫియాదారులకు సంబంధిత అధికారులు ప్రోత్సాహం మెండుగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మద్యం మాఫియా సిండికేట్ దారుల అక్రమార్జనను నిలిపివేయాలని ప్రజలు వాపోతున్నారు.

నందికొండ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.. మంగత నాయక్

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 25(జనంసాక్షి)

నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు మహా శివరాత్రి సందర్భంగా మాజీ కౌన్సిలర్ మంగత నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం శివుడిని ఆరాదించే బక్తులకు,నందికొండ ప్రజలంకు మంచి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.చెడు ఎంత దుర్మార్గమైనదైనా, అంతిమ విజయం మాత్రం మంచిదేనని లోకంలోని ప్రజలందరినీ తన మూడో కంటితో సంరక్షిస్తున్న శివుడు, రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు అందించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు.

SELF GOVERNMENT
25-02-2025
MPPS U/M RAMANNA

ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

రామన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వాజిద తబస్సుమ్, ఉపాధ్యాయురాలు మెహరాజ్ ఫాతిమా బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా రఫియా, మండల విద్యాధికారిగా అబ్దుల్ రెహమాన్, ప్రధానోపాధ్యాయురాలిగా ఆతిఫా లు , అనస్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం:ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

Shot on OnePlus

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 25(జనంసాక్షి)
క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు.మంగళవారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కీర్తిశేషులు కనపర్తి నాగేంద్రమ్మ (13వ వర్ధంతి) జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి హాజరై విన్నర్ గా క్లియో మిష్టర్ డిఫ్ఫెన్ డబుల్ మిర్యాలగూడ జట్టుకు మరియు రన్నర్ గా నాగార్జునసాగర్ జట్లకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..కీర్తిశేషులు కనపర్తి నాగేంద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటు నిర్వహించటం చాలా సంతోషకరం అని,ఈ సందర్భంగా వారిని అభినందించారు.తదనంతరం ప్రత్యేకంగా విన్నర్,రన్నర్ జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కనపర్తి నాగేంద్రమ్మా కుమారులు వెంకట రత్నం, సుధాకర్, విద్యాసాగర్,తాజా మాజీ కౌన్సిలర్ రమేష్ జీ,రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ ప్రతాప్, మరియు టోర్నమెంట్ నిర్వాహకుడు చంద్రమౌళి నాయక్,నంది కొండ మున్సిపాలిటీ నాయకులు ఉంగరాల శ్రీను,చిన్ని,రాజగోపాల్ రెడ్డి, నరేందర్,సాగర్ రెడ్డి, నంది కొండ సత్యం,అఖష్,పిటర్,సుల్తాన్ ఖాన్,కస్తురి,జంగా రమేష్,రాము,కిరణ్ కుమార్,చందూలాల్,మరియు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతున్న నర్సిరెడ్డిని గెలిపించండి

ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ, డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని, గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ రంజాన్, టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ వి నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఉద్దండు షరీఫ్, పూర్వ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, పూర్వ కార్యదర్శి ప్రసాద్, టి ఎస్ యు టి ఎఫ్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి పి మహేష్, సతీష్, సీనియర్ నాయకులు రంగయ్య,బుచ్చయ్య, నాగేశ్వరావు శ్రీనివాసరావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు ..

నీళ్ల కోసం ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా..

చింతపల్లి, ఫిబ్రవరి 25(జనం సాక్షి)
చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్ వద్ద పద్మశాలి కాలనీ లో నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడంతో మహిళలు మంగళవారం ఖాళీ బిందెలతో ఎక్స్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. నీళ్ల రాక చాలా ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదు అని వాపోయారు ,నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దాదాపు గంటసేపు రాస్తారోకో చేయడంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆ కాలనీవాసులు అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.....

సాగర్ లో ఎన్.సి.డి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 25(జనంసాక్షి)
నాగార్జునసాగర్: నందికొండ మునిసిపాలిటీ పరిధిలో నాగార్జునసాగర్ లో నాన్ కమ్యూనికల్ డిసీజెస్(ఎన్ సి డి) స్పెషల్ ప్రోగ్రాం ని నిర్వహిస్తున్నామని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ తెలిపారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ లోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 30 సంవత్సరములు నిండిన వారికి బీపీ, షుగర్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో మూడు, నాలుగు రోజులపాటు తమ సిబ్బంది పరీక్షలు నిర్వహించి వివరాలు సేకరిస్తారు అని తెలిపారు. మంగళవారం నాడు హిల్ కాలనీలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో 30 సంవత్సరములు పైబడిన వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, సావిత్రి ,లింగయ్య ,తిరుమల చారి ,అంగన్వాడీ టీచర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

అడ్వకేట్ జటంగి వెంకటేశ్వర్లుకు

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నివాళి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
గత కొంతకాలంగా అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతూ మృతి చెందిన ప్రముఖ అడ్వకేట్ జటంగి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి వట్టి ఖమ్మంపహాడ్ లోని వారి నివాసంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

జామాయిల్ దొంగల గుట్టురట్టు

అధికార పార్టీ అండదండలతో యదేచ్ఛగా అక్రమ సంపాదన

అడ్డొస్తే అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు

దొంగలకే కొమ్ము కాస్తున్న పోలీస్ యంత్రాంగం

100 కి రెండు సార్లు డయల్ చేసిన పట్టించుకోని వైనం

విలేకరుల సమావేశంలో బాధితులు మద్దిపాటి వెంకటేశ్వరరావు, రవికుమార్

జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లడంతో కేసు నమోదు

టేకులపల్లి, ఫిబ్రవరి 25(జనంసాక్షి):
టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామములో గత 60 సంవత్సరాల నుండి పంటలు పండిస్తున్న మద్దిపాటి వెంకటేశ్వరరావు, రవి కుమారుల 20 ఎకరాల భూమిలో జామాయిల్ తోట రెండవ కటింగు కోసం తమకు తెలియకుండానే ఈ ప్రాంతానికి చెందిన అధికార పార్టీ నాయకులుగా చలామణి అవుతూ, పెద్ద మనుషులుగా మెలుగుతూ అక్రమంగా వారికి తెలియకుండా జామాయిల్ కర్రను అమ్మేందుకు అడ్వాన్స్ తీసుకొని అగ్రిమెంట్ రాసి ఇచ్చిన ఏలూరు కోటేశ్వరరావు, కొమరం చిట్టిబాబుల పై జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్లడంతో కేసు నమోదు చేశారు. మండలం లో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ వేరొకరి జామాయిల్ తోటను ఏలూరి కోటేశ్వరరావు, కొమరం చిట్టిబాబు లు కలిసి అక్రమ సంపాదనకు కుమ్మక్కై అమ్మేసి ఐదు లక్షల రూపాయలు అడ్వాన్స్ గా తీసుకొని దస్తవేజు రాసి ఇచ్చిన సంఘటన టేకులపల్లి మండలం సంపత్ నగర్ లో చోటుచేసుకుంది. అయితే దీని వెనుక అధికార పార్టీకి చెందిన మరికొంతమంది ప్రముఖులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అధికార పార్టీ అడ్డుపెట్టుకొని, అధికార యంత్రాంగాన్ని వారికి అనుకూలంగా మలుచుకొని ఈ మండలంలో అక్రమసంపాదనకు తెరదీస్తున్నారు. ఉన్నతాధికారులు నిక్కచ్చితంగా దృష్టి సారించి విచారణ చేపడితే మరెన్నో వెలుగులోకి వస్తాయి. దీనికి సంబంధించి బాధితులు మద్దిపాటి వెంకటేశ్వరరావు, రవి కుమారులు టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. 100 కి రెండు సార్లు ఫోన్ చేసినా పోలీసు యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించిందని బాధితులు వాపోయారు. అక్రమార్కులకే కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. టేకులపల్లి మండలం లోని సంపత్ నగర్ గ్రామపంచాయతీలో 20 ఎకరాల జామాయిల్ తోటను వేసుకున్న మద్దిపాటి వెంకటేశ్వరరావు రెండో కోతకి రావడంతో అమ్మే ప్రయత్నంలో ఉండగా టేకులపల్లి మండలంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతూ 20 ఎకరాల జామాయిల్ తోటాను అమ్మి వేసి ఐదు లక్షల రూపాయలు అడ్వాన్స్ గా తీసుకొని దస్తావేజు రాసి ఇచ్చిన సంఘటన టేకులపల్లి మండలంలో చోటుచేసుకుంది. గత 60 సంవత్సరాల నుండి సంపత్ నగర్ పరిధిలోని సర్వే నెంబర్ 303/2/84 పట్టా నెంబర్ 670 లో గల 20 ఎకరాల వ్యవసాయ భూమిలో గత 60 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ వయసు పై పడటంతో 20 ఎకరాలలో జామాయిల్ తోటను సాగు చేసుకుంటున్నానని, జామాయిల్ మొదటి కోతను నేనే కోసి అమ్ముకున్నానని రెండో కోత కి జామాయిల్ రావడంతో అమ్మేందుకు బేరా గాళ్లను చూస్తున్న సమయంలో టేకులపల్లి మండలంలోని పెద్ద మనుషులుగా చలామణి అవుతున్న ఏలూరు కోటేశ్వరరావు, కొమరం చిట్టిబాబు లు తనకు సంబంధించిన జామాయిల్ తోటను అమ్మివేసి అడ్వాన్సు ఐదు లక్షలు తీసుకొని నా పొలంలో జామాయిల్ కటింగ్ చేస్తుండగా సమాచారం అందడంతో నేరుగా నా పొలంలో రెండు ట్రాక్టర్లో ఎక్కించిన జామాయిల్ దిబ్బలను కటింగ్ చేస్తున్న కూలీలను పట్టుకొని నేరుగా పోలీస్ స్టేషన్ కు తరలించేందుకు 100 కి రెండుసార్లు డయల్ చేసిన పోలీసు యంత్రాంగం పట్టించుకోలేదని, చివరికి ఎస్సై కి ఫోన్ చేసిన రాలేదని విచారాన్ని వ్యక్తం చేశారు. నేరుగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి జామాయిల్ అక్రమాకులపై ఫిర్యాదు చేయగా పట్టించుకోకపో వడంతో నేరుగా ఎస్పి కి కూడా ఫిర్యాదు చేశానని అయినప్పటికీ పట్టించుకోకపోవడమే కాకుండా అక్రమార్కులకే పోలీసు యంత్రాంగం కొమ్ము కాషారని 22. 02. 2025 నాడు పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారని, మరల ఎస్పీ దగ్గరికి వెళ్లడంతో ఎటకేకలకు 24.02.2025 కేసు నమోదు చేశారని పోలీస్ యంత్రాంగంపై ఆ సహనాన్ని వ్యక్తం చేశారు. పోలీసులే అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మేము ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన చెందుతూ అన్నారు. మాకు తెలియకుండా మా జామాయిల్ తోటను అమ్మేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జామాయిల్ తోటను కటింగ్ చేసిన ప్రతి ఒక్కరిపై రెండు ట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ప్రదర్శన
అఖిల భారత రైతు కూలీ సంఘం - AIKMS

రైతాంగాన్ని ఆదుకోవాలి

పంట నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ

ఏవో కార్యాలయం ముందు ధర్నా సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)

టేకులపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
గత రెండు రోజులుగా కురిసిన తుఫాను వలన టేకులపల్లి మండలంలో సింగ్య తండా, లచ్చు తండా, మంగళ తండ, చుక్కాలబోడు,బద్దు తండా,నంద్యా తండా,బేతంపుడి,మద్దిరాల తండా,తుమ్మల చలక తదితర గ్రామాలలో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టపోయిందని ఈ గ్రామాలలో సర్వే నిర్వహించి ఎకరానికి 50వేల రూపాయలు రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవో అన్నపూర్ణకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో కురిసిన తుఫాను వలన చేతికందిన మొక్కజొన్న పంట నేలకొరిగిందని దీనితో ఆరుగాలం కష్టించి పెంచిన మొక్కజొన్న రైతుకు దక్కకుండా అయిందని అన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి చేదోడు, వాదోడుగా పంట చేతికి వస్తుందని ఆశించిన రైతుకి నిరాశ మిగిలిందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సర్వే నిర్వహించి ఎకరానికి 50వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత దరఖాస్తులతో రైతులు ఏవో కి సమర్పించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పైన పేర్కొనబడిన పలు గ్రామాలలో సర్వే నిర్వహించి రైతుకి ధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, నాయకులు భూక్య నర్సింగ్, మేకల వినోద్, ధరావత్ వెంకన్న, బిచ్చ, బోడా మంగీలాల్, బానోతు వెంకట్రాం రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు

హుజూర్ నగర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):
ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో ఒక్కో పోలింగ్ సెంటర్ నందు 6గురు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుటకు హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లను మంగళవారం పరిశీలించారు. హుజూర్ నగర్ పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ సెంటర్ నందు 185 మంది, గరిడేపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూల్ సెంటర్ నందు 94 మంది, నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు 95 మంది, పాలకవీడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు 22 మంది, మఠంపల్లి ఎమ్మార్సీ బిల్డింగ్ మీటింగ్ హాల్ నందు 34 మంది ఓటర్లు (మొత్తం 430 మంది) తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు. పోలింగ్ స్టేషన్ల నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం..

నేరేడుచర్ల (జనంసాక్షి) న్యూస్.విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని.జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ భాను నాయక్ అన్నారు.నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాలలో వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన ఉన్నతమైన విద్య అందిస్తుందన్నారు.ఇది గుర్తించి ఉచిత విద్యను ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అశోక్ రెడ్డి,ఇంచార్జి ప్రిన్సిపల్ పర్రెడ్డి వెంకటరమణ,డీఈసీ సభ్యులు జానపాట కృష్ణయ్య,గుడిపాటి లక్ష్మయ్య,డాక్టర్ మద్దిబడుగు సైదులు,అధ్యాపకులు,అధ్యాపక సిబ్బంది ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

అభినందనీయం

ఆలయ ఛైర్మన్ లవణం ఉపేందర్

రామన్నపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఆలయ ఛైర్మన్ లవణం ఉపేందర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంకు భక్తులు ఉదారతను చాటారు. పట్టణ కేంద్రానికి చెందిన పస్వాముల మురళి ఆలయానికి సీసీ కెమెరాను సహకారం అందించారు. అలాగే దేవస్థానంకు సౌండ్ పుంగలు అమంచి వెంకటేష్, ఎనూతల నాగప్ప సహకారం అందించారు. దాతల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి జరుగనున్నదని ఆలయ ఛైర్మన్ లవణం ఉపేందర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాజశేఖర్, కొంపెల్లి సుదేశ్, కానుగంటి మునీష్వర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ అండతో విజ్ఞాన యాత్రలు..

✧ ఆనంద ఉత్తేజంలో విద్యార్థులు

నిడమానూర్ (నాగార్జున సాగర్) జనంసాక్షి: నిత్యం బెంచీల మధ్య బ్లాక్ బోర్డు ముందు నాలుగు గోడల మధ్య పాఠ్యంశాలలో మునిగిపోయే విద్యార్థులు సాధారణంగా ఉల్లాసం, ఉత్సాహం ,ఆనందం కోల్పోయి ఉంటారు. మానసిక ఒత్తిడికి లోనవుతారు.వారికి కొంత ఊరట కలిగించేదుకు ఏటా పాఠశాలలో వారి సొంత ఖర్చులతో యాజమాన్యం వివిధ విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు చేయూతగా నిలిచెందుకు ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం శ్రీ) ప్రవేశపెట్టంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పథకం పేరిట కేంద్రం ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు వివిధ ప్రాంతాలనూ తిలకించేందుకు ఒక్కొక్క విద్యార్థికి రూ. 500 చొప్పున ఇటీవల నిధులు విడుదల చేసింది .వీటితో ఆయా పాఠశాలల నిర్వహకులు తమ విద్యార్థులను చారిత్రక ప్రదేశాల సందర్శనకు తీసుకెళుతున్నారు . అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలోని జివి గూడెం లోనే టీఎస్ రెసిడెన్షియల్ (సీఓఈ) పాఠశాల ఈ పథకం కింద ఎంపికైంది ఇటీవల సుమారు వందల మంది విద్యార్థులతో హైదరాబాదులోనే వివిధ చారిత్రక కట్టడాలు బిర్లా ప్లానిటోరియం, సెక్రటేరియట్ అమరవీరుల స్థూపం ఎన్టీఆర్ గార్డెన్ లాంటి ప్రదేశాలను చూసి వచ్చారు. రెండో విడత కింద మంగళవారం నాగార్జున్ సాగర్ సందర్శనకు వచ్చారు. ఇక్కడ బుద్దవనం,విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సాగర్ లోని బోటింగ్ ప్రయాణం చేసి విద్యార్థులు ఉత్సాహంగా, ఆనందంతో గడిపారు. మంచి అనుభూతి పొందుతున్నారు.

పీఎం శ్రీ పథకం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతి పొందుతారు..
ప్రిన్సిపల్ లలిత కుమారి
గంధవారి గూడెం, టీ ఎస్ రెసిడెన్షియల్,(సీఓఈ) పాఠశాల

పీఎం శ్రీ పథకం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతి పొందుతున్నారు. విద్యార్థులు పలు పట్టణాల్లోని చారిత్రకట్టడాలు ప్రసిద్ధిగాంచిన ఆలయాలు సందర్శించడంలో వారిలో మానసిక ఒత్తిడి దూరం అవుతున్నారు. యాత్రల సందర్భంగా చాలా అంశాలు తెలుసుకుంటారు తోటి మిత్రులతో కలిసి వెళ్లడంతో స్నేహబంధాలు బలపడతాయి. పరీక్షల సమయంలో యాత్రలకు వెళ్ళడం వారి ఉత్తేజం పెరిగి మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. పీఎం శ్రీ పథకం అమలు చేయడం విద్యార్థులు అధ్యాపక బృందం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పీఏంశ్రీ పథకం వరం లాంటిది..
దోరేపల్లి జోస్నిత 7వ,తరగతి జీవీగూడెం టీఎస్ రెసిడెన్షియల్(సీఓఈ) పాఠశాల

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ ఫైర్ రైసింగ్ పిఏంశ్రీ మాకు వరం లాంటిది. ఈ పథకం ద్వారా విద్యార్థుల మానసిక ప్రశాంత, మంచిఅనుభూతి, కలిగించింది యాత్రల సందర్శన వలన ప్రసిద్ధిగాంచిన కట్టడాలపై పలు రకాల అంశాలపై మాకు మంచి అవగాహన పెంపొందుతుంది. అందరిలోనూ స్నేహ బంధాలు బలపడతయన్నారు. పిఏంశ్రీ పథకం ప్రవేశపెట్టడంపై మేము హర్షం వ్యక్తం చేస్తున్నాం.

వివాహిత దారుణ హత్య..

భర్తపై అనుమానం .?

గత కొన్ని రోజులుగా భార్య,భర్త దంపతుల మధ్య మనస్పర్థలు

తల్లి మరణానికి కారణం తండ్రి అని పోలీసులకు కుమారుడు ఫిర్యాదు

పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 25

పి.ఏ.పల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామంలో వివాహిత హత్య లో కేసు విషయంలో మృతురాలి కుమారుడు కొట్ర పవన్ తెలిపిన వివరాల కొట్ర పెద్దయ్య మరియు మృతురాలు కొట్ర లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా మనస్పర్ధలు వచ్చి పరస్పరం గొడవ పడుతున్నారు.అందులో భాగంగా నిన్న రాత్రి కూడా భోజనం ముగించుకున్న తర్వాత గొడవపడ్డారు.పవన్ కుమార్ ఈరోజు తెల్లవారుజామున 3 గంటలకు లేచి చూడగా అతని తండ్రి పెద్దయ్య ఇంటి ముందల మెట్ల పక్కల పొలానికి వాడే మందు తాగి పడి ఉన్నాడు.అట్టి విషయాన్ని వారి అమ్మ గారైన లక్ష్మమ్మకు చెబుదామని ఇంట్లోకి వెళ్లి చూడగా ఆమె మెడ పై పదునైన ఆయుధంతో బలంగా నరికిన గాట్లతో రక్తస్రావం జరిగి చనిపోయినది.ఇట్టి విషయాన్ని అతని తండ్రిని నిలదీయగా నేను చూసుకుంటాను మీ అమ్మ గురించి వదిలేయ్ అని అంటూ స్పృహ కోల్పోయాడు.అది గమనించి ఆ చుట్టూ పక్కన వాళ్ళని పిలిపించి అతన్ని చికిత్స గురించి ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం అతనికి ఆసుపత్రిలో చికిత్స జరుగుతుంది.వాళ్ల అమ్మ మరణానికి తండ్రి కారణమని కొట్ర పవన్ గుడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పవన్ ఫిర్యాదు మేరకు గుడిపల్లి ఎస్సై నరసింహులు గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల

భువనగిరి టౌన్ ఫిబ్రవరి 25(జనం సాక్షి)

భువనగిరి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించుకునే విధంగ ఫ్యామిలీ లూప్ నిర్వహించడం జరిగింది. నేటి సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులు విలువ తెలియకుండా తల్లిదండ్రుల పట్ల గౌరవం అభిమానాలు లేకుండా ఉన్న నేపథ్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి పిల్లలకు పేరెంట్స్ విలువ తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పల్లె వెంకట్ కో ఆర్డినేటర్ రమేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్లో చిన్న వయసు నుంచి తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని నింపిన యాజమాన్య కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 39.50 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

నాగార్జునసాగర్,ఫిబ్రవరి 25(జనంసాక్షి)

పేద ప్రజలకు పంపిణీ చేయవలసిన 39.50 రేషన్ బియ్యాన్ని ప్రక్కదోవ పట్టించి అధిక డబ్బులకి అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేసిన ఘటన నాగార్జునసాగర్ లో చోటు చేసుకుంది.సోమవారం మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నాగార్జునసాగర్ బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తూవుండగా చింతలపాలెం వైపు నుండి ఒక ఐచర్ వాహనం నెంబర్ %ూా 39్% 5943 అనుమానాస్పదంగా వస్తుండగా అట్టి వాహనాన్ని ఆపే క్రమంలో అందులో నుండి ఒక వ్యక్తి దూకి పారిపోగా మిగిలిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని విచారించగా రేషన్ డీలర్లు మనమాల నరసింహ,సపావత్ విజయ్ రేషన్ షాప్ ల ద్వారా వచ్చే కమిషన్ సరిపోకపోవడంతో పిడిఎస్ బియ్యాన్ని పక్క దారి పట్టించి దళారులకు అమ్ముకుంటే అధిక మొత్తంలో డబ్బు వస్తుందని ఉద్దేశంతో నాయకుని తండాకు చెందిన దేవుజా నాయక్ అనే రేషన్ డీలర్ మరియు చింతలపాలెం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తుల ద్వారా ఆంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారులైనటువంటి తిరువాయిపాటి వెంకటేశ్వర్లు, వెంకట్ మరియు అతని బిజినెస్ పార్ట్నర్ అయిన శెట్టిపల్లి వెంకటేశ్వర్లు అను వారితో మాట్లాడుకొని గత కొంతకాలంగా పిడిఎస్ బియ్యం కొని అమ్ముకుంటున్నారు ఆదేమాదిరిగా సోమవారం తెల్లవారుజామున ఆంధ్ర నుంచి వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు లు ఐచర్ వాహనం నెంబర్ ఏ.పి 39 %% 5943 వాహనం తీసుకొని వచ్చి దేవుజా నాయక్ మరియు నాగరాజులను కలిసి వారి తోపాటు చిల్కాపురం డీలర్ అయినటువంటి నరసింహ దగ్గరికి వెళ్లి 50 బస్తాల పిడిఎస్ బియ్యం ఎక్కించుకొని అక్కడి నుండి గరికేనట్ తండా లో మరో రేషన్ డీలర్ అయినటువంటి సపావత్ విజయ్ దగ్గర 30 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని ఎక్కించుకొని ఆంధ్రాకు వెళ్లే సమయంలో నాగార్జున సాగర్ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసు వారు పట్టుకొని పిడిఎస్ రైస్ ను మరియు ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని అందులో ఉన్నటువంటి నరసరావుపేటకు చెందిన డ్రైవర్ బ్రహ్మం,రాజును మరియు దుర్గి కి చెందిన వెంకటేశ్వర్లు మరియు చిల్కాపురం చెందిన రేషన్ డీలర్ నరసింహా లను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కేసులో సీఐ బీసన్న సూచనలతో నిందితులను పట్టుకొవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజయపురి టౌన్ ఎస్.ఐ సంపత్,ఏ.ఎస్.ఐ గురునాథం,హెచ్.సి శంకర్ బాబు, వెంకటేశ్వర్లు,పి.సి రామకోటి,జావిద్, సురేష్,హెచ్.జి నరసింహా లను డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అభినందించడం జరిగింది.

జాతరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు : సీఐ మురళి

ముదిగొండ, ఫిబ్రవరి 25, (జనంసాక్షి) : మండలం పరిధిలోని వల్లాపురం గ్రామంలో ఉన్న శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం వద్ద శివరాత్రి సందర్భంగా జరిగే జాతరలో ఏర్పాట్లు చేస్తున్నామని ముదిగొండ సీఐ ఓ. మురళి తెలిపారు. అంతేకాకుండా జాతరకు ప్రజలు తీసుకువచ్చే వాహనాల వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు. వేలాదిమంది భక్తులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరిహద్దుల్లోని జిల్లాల నుంచి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాలతో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందని వివరించారు. జాతరపై అడుగడుగున పోలీస్ నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తామని చెప్పారు.

ఎఫ్ఎల్ఎన్ బాలమేలో ప్రతిభ చాటిన మర్కోడు ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థిని

ఆళ్లపల్లి ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
ఎఫ్ఎల్ఎన్ బాలమేల లో భాగంగా మర్కోడు ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థిని జల్లారపు సాహితి అన్ని సబ్జెక్టులలో ప్రతిభ చూపించింది. దీంతో గ్రేడ్లను ఇస్తూ ఉపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతా రావు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రమేష్ హరినాథ్ తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ ప్రిన్సిపాల్ మద్ది నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో శ్రీలక్ష్మి వెంకటసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని మలుపుతిప్పే కళాశాల స్థాయి చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాల గౌడ్ అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ. 10 వేలు,మరో నలుగురు విద్యార్థులకు రూ. 2వేలు, ఇద్దరు విద్యార్థులకు రూ. 1000 చొప్పున కళాశాల కరస్పాండెంట్ కారింగుల బాల గౌడ్ నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ హైమవతి, కళాశాల ఛైర్మన్ కారింగుల విజయలక్ష్మి, కరస్పాండెంట్ బాల గౌడ్ , ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ స్థాయి బాలమేళా విజేత బొమ్మనపల్లి

టేకులపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి): బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కాంప్లెక్స్ స్థాయి లో మంగళవారం జరిగిన బాలమేళాలో 13 పాఠశాలలు పాల్గొన్నాయి. కాంప్లెక్స్ స్థాయిలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లికి ప్రథమ స్థానం లభించింది. బొమ్మనపల్లి హైస్కూల్లో జరిగిన ముగింపు కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, కార్యదర్శి రమేష్ బాబు చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం జ్యోతి రాణి, అసిస్టెంట్ పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్ లు ఈ బహుమతిని స్వీకరించారు. అదేవిధంగా కాంప్లెక్స్ స్థాయిలో ద్వితీయ చింతలంక ,తృతీయ గోప్యా తండాలకు బహుమతులతో పాటు, తరగతుల వారీగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఎంపీపీ ఎస్ మంగ్యా తండా హెచ్ఎం వీరన్న,13 పాఠశాలల హెడ్మాస్టర్లు,టీచర్లు,హైస్కూల్ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ISGF)తరపున సర్టిఫికెట్లను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను, మెమంటో లను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని, అతిథులను శాలువాలతో సత్కరించారు.

పరామర్శ

తెలగవరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, టీజీ ఐడిసిచైర్మన్ మువ్వా

కల్లూరు ఫిబ్రవరి 25(జనంసాక్షి) :
కల్లూరు మండలం తెలగవరం గ్రామానికి చెందిన కస్తాల రాధాకృష్ణ,బొగ్గరపు రామయ్య లు అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి , టి జి ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు మంగళవారం తెలగవరం గ్రామం చేరుకొని కీర్తిశేషులు కస్తాల రాధాకృష్ణ,, బొగ్గారపు రామయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాకుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, టెలికం అడ్వైజ్ కమిటీ మెంబర్ యాస వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, మట్టూరి జనార్ధన్, కె.వి.ఆర్, రాచబోయిన శ్రీనివాసరావు, పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య సేవలు

మలక్ పేట యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు ప్రత్యేక వైద్య సేవలు

ఎంఆర్ లినాక్ వంటి అత్యధిక రేడియేషన్ యంత్రాలతో చికిత్స

సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ నివాళిక

YASHODA HOSPITALS
MALAKPET

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
హైదరాబాద్ లోని మలక్ పేట యశోద ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్. నివాలిక,హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హొటల్ లో మలక్ పేట యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నివాలిక మాట్లాడుతూ భారతీయ మహిళల్లో సాధారణంగా కనిపించే క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ రెండవ అతి సాధారణ క్యాన్సర్ అని అన్నారు. రాష్ట్రంలో కూడా గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని,ఈ వ్యాధి మహిళల ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయటంతో పాటు వారి కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తుందన్నారు. మలక్ పేట యశోద ఆసుపత్రిలో అత్యంత అధునాతనమైన రేడియేషన్ థెరపీ పద్ధతులను ఉపయోగించి అనేకమంది గర్భాశయ క్యాన్సర్ రోగుల ప్రాణాలు కాపాడుతున్నట్లు తెలిపారు. 2018 నుండి 2022 సంవత్సరాల మధ్య కాలంలో పలు కారణాలతో సూర్యాపేటకు చెందిన ఐదుగురు రోగులు తమ ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. వివిధ విధానాల్లో వారికి సమగ్రంగా పరీక్షలు చేయగా ఆ ఐదుగురు రోగులకు గర్భాశయ స్క్వామస్ సెల్ కార్సినిమాగా నిర్ధారణ అయినట్లు చెప్పారు. వారిలో ప్రతి ఒక్కరికి ఐదు నుండి ఆరు వారాలు ఆధునాతన రేడియేషన్ థెరపీ, వారానికోకసారి కీమో థెరపీ, మూడు వారాల బ్రాకీ థెరపీలతో కూడిన ప్రత్యేక చికిత్సను అందించడం జరిగిందన్నారు. సూర్యాపేట ప్రాంతానికి చెందిన ఈ ఐదుగురు భిక్షమమ్మ, మైసమ్మ, మంగమ్మ, విజయలక్ష్మి, నరసమ్మ పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉండటం విశేషమని అన్నారు. వీరందరికి యశోద హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిస్థాయిలో ఉచిత చికిత్సను అందించామన్నారు. చికిత్స చేయించుకున్న ఐదారు సంవత్సరాల తర్వాత కూడా వారి ఆరోగ్యం పూర్తిస్థాయి నిలకడగా ఉందన్నారు. యశోద హాస్పిటల్ లోని అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగం దేశంలో మొట్టమొదటి సమర్ధవంతమైన, ఆధునాతన చికిత్స సౌకర్యాలు కలిగిన విభాగమని తెలిపారు. ఎంఆర్ లికాన్ వంటి అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆ హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తమ ఆసుపత్రి నందు అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నిపుణులైన యశోద వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టమైన వ్యాధులకు కూడా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా తాము అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి శివాలయంలో మారుమోగనున్న

శివనామస్మరణలు

- రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మారగాని శ్రీనివాస్
- పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న శివాలయం
- 58 ఆలయాల పునర్నిర్మాణ కర్త మారగాని

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ), ఫిబ్రవరి 25 (జనంసాక్షి):
రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు వచ్చే విధంగా అన్నపురెడ్డిపల్లి మండలానికి ప్రత్యేకతను తీసుకువచ్చిన ఘనత శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున పున నిర్మాణ ఆలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావుకు దక్కుతుంది అనటంలో అతిశయోక్తి లేదు. నేడు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వేలాదిమంది సమక్షంలో జరగనున్నాయి. సుమారు ఏడు కోట్ల రూపాయలతో ఆలయ పునః నిర్మాణం జరిగిందంటే దానికి మూల కారకుడు అయిన మారగాని శ్రీనివాసరావు పేరు ప్రతి ఒకరి నోట వినబడుతుంది. ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల విగ్రహాలు, 11 అడుగుల నందీశ్వరుడు, నవగ్రహాలు, కోనేరు ,దక్షిణామూర్తి, కన్నప్ప ,భారీ ఆంజనేయ స్వామి విగ్రహాలతో భక్తులను కనువిందు చేస్తున్నాయి. అన్నపురెడ్డిపల్లి పుణ్యక్షేత్రంగా మార్చడంలో మారగాని శ్రీనివాసరావు ప్రధాన భూమిక పోషించారు. ఒక అన్నపురెడ్డిపల్లి మండలంలోని కాకుండా అశ్వరావుపేట నియోజకవర్గం తో పాటు పలు మండలాల్లో 58 ఆలయాల పునర్నిర్మాణానికి తనవంతుగా కృషి చేసిన వ్యక్తి. నేడు జరగనున్న శివపార్వతుల కళ్యాణం తో పాటు శివరాత్రి ఉత్సవాలకు వేలాదిమంది హాజరైన వారికి అన్ని రకాల సదుపాయాలను ఆలయ ఇంచార్జ్ మేనేజర్ పాకాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేలు జిల్లా స్థాయి అధికారులు తో పాటు రాష్ట్రస్థాయి నలుమూల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరవ్వనున్నారు. నేడు మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసుకొనటానికి వీలుగా ప్రత్యేక ఏర్పాటు చేశారు.

జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో గిర్దావర్లకు సన్మానం

పినపాక, ఫిబ్రవరి 25(జనంసాక్షి):
పినపాక తాసిల్దార్ కార్యాలయంలో గిరిధావర్-1 గా బాధ్యతలు చేపట్టిన గణపతిని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిర్దావర్లు రమేష్, గణపతి లను సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే అధికారులు మండలంలో విధులు నిర్వహించడం తమకు ఎంతో సంతోషదాయకమని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల రామకృష్ణ దొర, పినపాక మండల అధ్యక్షులు కొమరం శీను అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి

చంద్రుగొండ ,ఫిబ్రవరి 25(జనంసాక్షి):
చంద్రుగొండ మండల కేంద్రంలోశ్రీసంత్ సేవాలాల్ 286 వ జయంతి ఉత్సవాలను బంజారాలు ఘనంగా నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దేవుడు శ్రీ సంతు సేవాలాల్ మహారాజు అని బంజారా లు అన్నారు. మంగళవారం శ్రీశ్రీశ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రధాన సెంటర్ నుండి గ్రామ శివారులోని సేవాలాల్ ఉత్సవాల వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన సాంప్రదాయాల ప్రకారం నృత్య ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని గిరిజనుల పండుగ గుర్తించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల రాజకీయ నాయకులు గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

టీజీ రెసిడెన్షియల్ పాఠశాలలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

10 YEARS CELEBRATIONS OF
BETI BACHAO BETI PADHAO
DISTRICT HUB FOR EMPOWERMENT OF WOMEN
KHAMMAM

కల్లూరు ఫిబ్రవరి 25 (జనంసాక్షి)
కల్లూరు పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపస్ లో గల తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కనకదుర్గ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ద ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి సమీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, బొమ్మ ద్వారా పిల్లలకు సేఫ్ టచ్ మరియు అన్సేఫ్ టచ్ గురించి, బాల కార్మికులు, బాల్యవివాహాలు,బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలపై, అవగాహన కల్పించారు.చదువు ఆగిపోవడం, లేదా అర్థవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందిఅని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు,,ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ అఫెన్సెస్ ఆక్ట్ 2012 చట్టంపై , పిల్లలకు కెరీర్ కౌన్సిలింగ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగాఇంటర్నెట్ అబ్యూస్ ,బేటి బచావో బేటి పడావో అనే పథకం గురించి పిల్లలకు అవగాహన కల్పించి పిల్లలు , స్కూలు సిబ్బందితో కలిసి ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ,కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్ పాల్గొన్నారు.

రైతన్నలకు క్వింటాకు 500/- బోనస్ బకాయిలను విడుదల చేయాలి

నేరేడుచర్ల (జనంసాక్షి) :
రైతన్నలకు క్వింటాకు 500/- బోనస్ బకాయిలను విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు పండించిన పంటకు క్వింటాకు 500/- బోనస్ వస్తుందన్న ఆశతో వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి కేంద్రాలకు అమ్మడం జరిగింది. కానీ మూడు నెలలు గడిచినా కూడా ఇంత వరకు 500/- బోనస్ అన్నదాతలకు అందక ఇబ్బంది పడుతున్నారు.ఇంకా రైతులకి పూర్తి స్థాయిలో రుణమాఫీ అందక, రైతు భరోసా డబ్బులు వానాకాలం పంటకు ఇవ్వకపోగా ,యాసంగి పంటకు మూడు ఎకరాల లోపు కూడా అందరికీ అందక, రైతన్నలు ఇబ్బంది పడడం జరుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలకు న్యాయం జరిగేలా బోనస్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దుమ్ము లేపుతున్న బియ్యం లారీలు

- గ్రామాలలో అతివేగం
- పట్టించుకోవాలని పలువురు డిమాండ్

ఆళ్లపల్లి ఫిబ్రవరి 25(జనంసాక్షి):
మండల పరిధిలోని మార్కోడు గ్రామపంచాయతీలో గత 2, 3 రోజులుగా గోదాం కి రోజుకి సుమారు 10 నుండి 20 లారీలు అతివేగంగా, బియ్యంలోడుతూ గ్రామాలలో రహదారిపై ఉన్న దుమ్ములేపుతున్నాయి. దీంతో ఆయా గ్రామలలో గృహాలలో కి దుమ్ము చేరడంతో, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతివేగంగా లారీలు ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతా యని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు లారీలను అదుపు చేసి దుమ్ము, ముందస్తు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పి.ఏ.పల్లి/గుడిపల్లి,ఫిబ్రవరి 25
గుడిపల్లి మండలం కేశంనేనిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి గా రమావత్ నందిని, ప్రధానోపాధ్యాయులుగా రమావత్ సుజాత,వివిధ సబ్జెక్టుల బోధన చెప్పడానికి ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సముద్రాల శ్రీనయ్య,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రమావత్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, అంగన్వాడి సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయి

టెన్త్ విద్యార్థులతో ఐటిడిఎ పిఓ రాహుల్

పాల్వంచ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది 10వ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మండలంలోని ఉల్వనూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి 10వ తరగతి విద్యార్థినిలతో కలిసి ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన పాఠ్యాంశాలను తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని అన్నారు. టెన్త్ తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని, అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు.

అనంతరం కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో వేదిక్ మాథ్స్ తరగతిని ఉపాధ్యాయురాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించి పిల్లల చేత బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పిల్లలకు సూచనలు ఇస్తూ గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మ్యాథ్స్ ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని, పిల్లల క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికి పోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ లో వేదిక్ గణితం సంబంధించిన ప్రాక్టీస్ పిల్లల చేత సంబంధిత హెచ్ఎంలు చేయించాలని అన్నారు. అలాగే ఉలవనూరు మరియు కిన్నెరసాని లో సైన్స్ ల్యాబ్ పరిశీలించి ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు ఏమైనా ఉంటే తీసివేయాలని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్ కావాలంటే తన దృష్టికి తీసుకొని రావాలని పిల్లలకు మాత్రం తప్పనిసరిగా ప్రాక్టికల్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఉలవనూరు హెచ్ఎం విజయలక్ష్మి, కిన్నెరసాని హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం, ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత మరియు తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు మరియు పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

అలరించిన స్వపరిపాలన దినోత్సవం

పెన్ పహాడ్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) : మండల పరిధిలోని లింగాల గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా మంగళవారం వివిధ నాయకులు, అధికారులుగా ఒకరోజు స్వపరిపాలన కొనసాగించారు. విద్యార్థులే ఉపాధ్యాయులు,అధికారులు,నాయకులు అయినా వేళ స్వపరిపాలన దినోత్సవం పలువురిని అలరించింది ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధనను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రిగా వై ఇసాక్, కలెక్టర్గా జి శివమణి, డీఈఓగా వై హారిక, ఎంఈఓగా సిహెచ్ యూనికే, ప్రధానోపాధ్యాయులుగా ఎం జాగృతి, ఉపాధ్యాయులుగా ఆర్ దీప్తి, ఆర్ యోగేష్, బి పల్లవి, వై బ్లెస్సి, ఎం రేవంత్, ఆర్ సామెల్ పాల్, ఎల్ ఓమిత, వై రోహిత్, పిటిగా జీ ఉదయ్, అటెండర్ గా ఎం రుత్విక్ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుడిగం కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు బి గోవిందు, బి శ్రీనివాస్ రెడ్డి, కే సతీష్,తదితరులు పాల్గొన్నారు...

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో

గాంధీజీ విద్యార్థుల ప్రతిభ

కరాటే పోటీల్లో పథకాలను సాధించిన విద్యార్థులను అభినందించిన ఎస్సై వెంకన్న

కరాటే శారీరక దృఢత్వానికి, మానసిక వికాసానికి దోహదపడుతుంది

ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూర్,ఫిబ్రవరి25,జనం సాక్షి

చండూరు పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మంగళవారం నిర్వహించిన కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి, పతకాలు సాధించిన విద్యార్దులకు స్థానికులు ఎస్.ఐ నర్సింగ్ వెంకన్న అభినందనలు తెలియజేశారు.ఆదివారం నల్లగొండ పట్టణం లోని శివాంజనేయ గార్డేన్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ వారియర్స్ కప్-2025 లో చండూరు పట్టణానికి చెందిన గాంధీజీ పాఠశాల విద్యార్దులు ఏకాంగా పది బంగారు పథకాలు, ఏడు రజత పథకాలను,7 కాంస్య పథకాలు,4 ప్రశంస పథకాలు సాధించి విజయ దుందుభి మ్రోగించారు.బంగారు పథకాలను సాధించిన విద్యార్థులు శ్రీనిధి,ఓం,ఐశ్వర్య,చక్రధర్,అభినయ్,లలిత్ కిషోర్,విజయ్ కాంత్ లు,వెండి పథకాలు సాధించిన విద్యార్థులు సహస్ర,దినేష్, చరణ్, అభినవ్, గోపిలత లు సాధించారు. అదేవిధంగా కాంస్య పథకాలను దినేష్, గోపిలత, తేజస్వినిి,లలిత్ కిషోర్, త్రినాధ్, ఆశ్రిత, విజయ్ కాంత్ లు సాధించిన వారిలో ఉన్నారు.విజేతలైన విద్యార్థులను చండూరు ఎస్సై బహుమతులను,మెడల్స్ ను,సర్టిఫికెట్లను అందించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని పథకాలు సాధించి చదువుకున్న పాఠశాలకు, పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వానికీ,మానసిక వికాసానికి దోహద పడుతుందని,ప్రతి విద్యార్థి అంకిత భావంతో కరాటేను నేర్చుకొని రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య,కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,గణేష్, యాదగిరి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి!

కనగల్లు. ఫిబ్రవరి 25 (జనం సాక్షి)

ధర్వేశిపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి సైదిరెడ్డి-సరిత దంపతుల కుమారుడు రితిక్ తేజ రెడ్డి, కుమార్తె కీర్తన రెడ్డిల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఎల్లమ్మ దేవాలయం సమీపంలో శ్రీ వేద ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు, అలాగే టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, ఎర్రోళ్ల సంజీవ, మాజీ ఎంపీపీ కరీం పాషా మాజీ వైస్ ఎంపీ పీ రామగిరి శ్రీధర్ రావు మాజి ఎంపీటీసీలు బోయపల్లి జానయ్య గౌడ్, నాయకులు వంగాల సహదేవరెడ్డి, గోన రవీందర్రావు ధోటి శ్రీనివాస్, జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కడారి కృష్ణయ్య అయితగోని యాదయ్య గౌడ్ పగిళ్ల యాదయ్య నర్సింగ్ కృష్ణయ్య కారింగుజానయ్య సింగం కోటేష్ చింతల యాదగిరి ఆదిమల్ల లింగయ్య సిహెచ్ రామచంద్రన్. నామ నాగేష్, ఎర్ర మాద వెంకట్ రెడ్డి, ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ కే గోపాల్ రెడ్డి, అలుగుబెల్లి నరసింహారెడ్డి, దే ప కర్ణాకర్ రెడ్డి, నల్లబోతు యాదగిరి, స్వామి బంధుమిత్రులు పాల్గొని చిరంజీవులను దీవించారు